క్లుప్తంగా

తుంగతుర్తి ఎస్ఐగా క్రాంతికుమార్



తుంగతుర్తి : తుంగతుర్తి మండల నూతన ఎస్ఐ గా రుద్ర క్రాంతికుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. తుంగతుర్తి ఎస్ఐగా పనిచేస్తున్న ఏడుకొండలు ఇటీవల బదిలీ కావడంతో ఆయన స్థానంలో నల్లగొండలోని మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న రుద్ర క్రాంతికుమార్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొండ సురేష్



నియామకపత్రాన్ని అందజేస్తున్న మండల అధ్యక్షుడు సిరపంగి నవీన్

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన కొండ సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిపారు. ఉపాధ్యక్షులుగా చిలుక వెంకటేష్, యాసాని రాజశేఖర్, ప్రధానకార్యదర్శులుగా కలకొండ పరశురామ్, గోగుల విష్ణు, సంయుక్త కార్యదర్శిగా యాసాని రోహిత్, ప్రచార కార్యదర్శిగా కలకొండ చిరంజీవి, సభ్యులుగా కలకొండ రాంబాబు, కలకొండ మహేష్, వీరయ్య, సిద్ధూ, మనోహర్, సైదులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిరపంగి నవీన్, ఎంపీఎస్ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలి

నడిగూడెం : నిత్యావసరాల ధరలను ప్రభుత్వం తగ్గించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సంఘం మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, నాయకులు వల్లెపు శ్రీనివాస్, గుంజ మురళి, చిమట నాగరాజు, షేక్ సుభాని, రావుల నాగయ్య పాల్గొన్నారు.

సన్నాలకు షరతులు లేకుండా బోనస్



తిరుమలగిరి : అనంతారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



తుంగతుర్తిలో..

తిరుమలగిరి : రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే సన్న రకం వడ్లకు ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.2320తోపాటు షరతులు లేకుండా రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తుందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. ఆదివారం అనంతారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, జమ్మిలాల్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, వంశీ, కమిషనర్ బుచ్చిబాబు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

నాగారం : రైతులు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి, ఈటూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కేంద్రాల్లో తూకాలు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, సుంకరి జనార్దన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, నాతి వీరమల్లు, మాజీ ఎంపీటీసీ చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎల్మకంటి సోమన్న, గుంటకండ్ల అశోక్‌రెడ్డి, రాంరెడ్డి, ఆలకుంట్ల బాలకృష్ణ, వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నాగారం : ఫణిగిరిలో..

అర్వపల్లి : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి, ఉమామహేశ్వర రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దాసరి సోమయ్య, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, బైరబోయిన మహరాజు, నిర్వాహకులు నిమ్మల నిరంజన్, గొని వెంకన్న, బొల్లం సైదులు, కుంభం సురేష్, మాదగాని సుదర్శన్, మల్లయ్య, నర్సింగ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

తుంగతుర్తి : రైతులు పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, సీఈఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, ఈదప్ప, పులుగుజ్జ యాకయ్య, యాదగిరి, మహేష్, ఉమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్‌కు వినతి

తిరుమలగిరి : విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టులు కన్వర్షన్ చేయాలని ఆదివారం ఎమ్మెల్యే సామేల్‌కు తిరుమలగిరిలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ మెంబర్ మేడ మారయ్య, సంకెపల్లి దయాకర్‌రెడ్డి, నీలం సైదులు, మల్లాచారి, రామస్వామి, బాలాజీ, జగన్ పాల్గొన్నారు.

నాగారం : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సామేల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ మేడే మారయ్య, సూర్యాపేట డివిజన్ కన్వీనర్ సంకేపల్లి దయాకర్, తుంగతుర్తి డివిజన్ ఉపాధ్యక్షుడు నీలం సైదులు, తుంగతుర్తి సెక్షన్ లీడర్ మల్లాచారి, ఇరుగు రామస్వామి, లకావత్ బాలాజీ, గద్దల జగన్ తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి



జాజిరెడ్డిగూడెంలో ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్, నాయకులు

అర్వపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ కోరారు. జాజిరెడ్డిగూడెంలో యోగా నందలక్ష్మీనర్సింహస్వామి రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం చాకలి ఐలమ్మకు తగిన గుర్తింపు ఇచ్చిందని చెప్పారు. హైదరాబాద్‌లో మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టారని, ఐలమ్మ మనవరాలిని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలిగా నియమించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతోందని అన్నారు. ఈ సభలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి, సామ అభిషేక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, విగ్రహదాత గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్ పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, గుడిపల్లి సోమిరెడ్డి, ఇందుర్తి వెంకట్‌రెడ్డి, ఈదుల వీరపాపయ్య, సంఘం అధ్యక్షుడు తాడూరి గిరిబాబు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, తాడూరి యాదగిరి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



సూర్యనాయక్‌తండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్, తదితరులు



ఆత్మకూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

అర్వపల్లి : సూర్యనాయక్‌తండాలో ఆదివారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, మాజీ సర్పంచ్ లూనావత్ స్వాతి రవీందర్‌నాయక్, ఐకేపీ ఏపీఎం మల్లేష్,అధ్యక్షురాలు తారాదేవి, వీఓఏ సునీత, నర్సింహ, లూనావత్ కిషన్, భద్రు, వెంకన్న, అమర్‌సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్ పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మిర్యాల వనజ, గోపగాని మల్లయ్య, బెల్లంకొండ యల్లయ్య, దేశోజు భద్రాచారి, సీఈఓ పట్నం లక్ష్మారెడ్డి, కోఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ ఆడిటర్ శ్రీ బడేసాబ్, ఏఈఓ శివ, సంఘం సిబ్బంది, మండల రైతులు పాల్గొన్నారు.

పేదలకు సువెన్ సేవలు అభినందనీయం



దురాజ్‌పల్లిలో ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

చివ్వెంల : పేదల కోసం సువెన్ ఫార్మా కంపెనీ చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. దురాజ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సువెన్ ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి, ఎండీ అంజాద్ అలీ, చెంచల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మయ్య మృతికి సంతాపం

మద్దిరాల : గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోట లక్ష్మయ్య కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదివారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నర్సయ్య, రేట్నేని శ్రీనివాస్, ముక్కాల అవిలమల్లు, హమీద్, తోట రమేష్, తీగల వెంకన్న, గుడ్ల వెంకన్న పాల్గొన్నారు.

టీఎస్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొండ రవి మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ మాదిగ పాల్గొని మండల కమిటీని ఎంపిక చేశారు. మండల ఉపాధ్యక్షుడిగా ఎడవల్లి నాగేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సూరారపు వెంకన్న మాదిగ, సహాయ కార్యదర్శిగా నవీల రమేష్ మాదిగ, కోశాధికారిగా తలకొప్పుల ఎల్లయ్య మాదిగను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాష్పంగు సత్యం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు పాతకోట్ల రమేష్ మాదిగ, ములకలపల్లి కాటయ్య మాదిగ, నవిల త్రికేష్ మాదిగ, ఇరుగు రాములు మాదిగ, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో బేరగాళ్లు ఎవరో ఎమ్మెల్యేనే తేల్చాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి



మాట్లాడుతున్న యోగానందచారి

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో బేరగాళ్లు ఎవరో ఎమ్మెల్యేనే తేల్చాలని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. ఆదివారం అర్వపల్లిలో కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులను బేరగాళ్లు అని ఇటీవల ఎమ్మెల్యే సామేల్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌లో ఉండి ఎమ్మెల్యే సామేల్‌కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని పార్టీలో చేర్చుకోవడం తగదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ సీనియర్లను పక్కన పెట్టి ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి పెద్దపీట వేయడం సరికాదని పేర్కొన్నారు. త్వరలో గాంధీభవన్‌కు వెళ్లి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాన్ని పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దరూరి యోగా నందచారి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు తాటిపాముల సోమయ్య ఇటీవల మరణించగా ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. సోమయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, పెసర సతీష్‌రెడ్డి, శిగ నసీర్‌గౌడ్, ఎల్లంల కొమిరెల్లి, మామిడి సత్యనారాయణ, బింగి కృష్ణమూర్తి ఉన్నారు.

కూలిన భారీ వృక్షం.. రాకపోకలు బంద్



అన్నారం శివారులో రహదారిపై కూలిన వృక్షం

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షానికి భారీ వృక్షం నేలకూలింది. వృక్షం రహదారిపై పడడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఎస్ఐ రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు ఆధ్వర్యంలో రహదారిపై ఉన్న భారీ వృక్షాన్ని జేసీబీ సహాయంతో తొలగించారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



నూర్జహాన్‌పేటలోని వ్యవసాయ భూముల్లో చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు



దోసపహాడ్ గ్రామ శివారులో..

- చేతికందే ఎత్తులో ఏర్పాటు
- భయాందోళనలో రైతులు

పెన్‌పహాడ్ : మండలంలోని పలు గ్రామాల వ్యవసాయ భూముల్లో విద్యుత్ తీగలు చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రైతులు వ్యవసాయ పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గాజులమల్కాపురం, దోసపహాడ్, నూర్జహాన్‌పేట, చీదెళ్ల, తంగెళ్లగూడెం, అనంతారం, అనాజీపురం తదితర గ్రామాల్లోని పంట పొలాల్లో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. లూజ్ వైర్లను సరిచేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

తీగలను సరిచేయాలి

విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉన్నాయి. దీంతో పంట పొలాల్లో పనులు చేసుకునే సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు వెంటనే తీగలను సరిచేసి సమస్యను పరిష్కరించాలి.

- సైదులు, రైతు, దోసపహాడ్

సమస్య పరిష్కరిస్తాం

మండలంలోని ఆయా గ్రామాల్లో విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ఉన్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. తమ సిబ్బంది అటువంటి తీగలను గుర్తించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.

- శ్రీనివాస్, విద్యుత్ ఏఈ పెన్‌పహాడ్

బాధిత కుటుంబానికి పరామర్శ

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన గుండగాని మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆదివారం మృతుడి చిత్రపటానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుజ్జ యుగంధర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని దుర్గయ్య, తునికి సాయిలు, గుండగాని శ్రీహరి, సూర్యప్రకాష్, పులుసు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



తిరుమలగిరిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



అర్వపల్లిలో..



ఆత్మకూర్(ఎస్) : నెమ్మికల్‌లో..



నాగారంలో..



తుంగతుర్తిలో..



మద్దిరాలలో..

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మూల వెంకట్‌రెడ్డి, ఎం.సురేందర్, నరేందర్, నరోత్తమ్‌రెడ్డి, బర్ల వెంకన్న, మల్లేష్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం అర్వపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో వేరు వేరుగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వేరు వేరుగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో నాయకులు వల్లపు గంగయ్య, మల్లయ్య, యుగంధర్, మిర్యాల వెంకన్న, కదారి నరేష్, పొట్టిపాక సైదులు, చిర్రబోయిన వెంకన్న, సురేష్, పెద్ది శ్రీను, సుందర్, దశరథరామారావు, ఓర్సు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ఖరీఫ్‌లో రైతుబంధు ఇవ్వలేకపోతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నెమ్మికల్‌లో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తుడి నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ముద్దం మధుసూదన్ రెడ్డి, బత్తుల ప్రసాద్, బెల్లంకొండ యాదగిరి, క్రిష్టారెడ్డి, సానబోయిన సుధాకర్, వెంకన్న, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అరెంపుల సైదులు, వెంకన్న నాయక్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక ప్రభుత్వం కాంగ్రెస్

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఖరీఫ్‌లో రైతుభరోసా ఇవ్వకుండా యాసంగిలో ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఈ కార్యమంలో బీఆర్ఎస్ నాయకులు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, భిక్షం, లక్ష్మణ్, నాగేందర్, బిట్టు నాగేశ్వరరావు, యగ్గడి మురళి, మీసాల లచ్చయ్య, రామినేని కృష్ణయ్య, మేకపోతుల సీతారాములు, నెమ్మాది వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద బీఆర్ఎస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య గౌడ్, దోమల బాలమల్లు, చంద్రమౌళి, చిప్పలపల్లి సోమయ్య, బండగొర్ల ఎల్లయ్య, ఈదుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, గాజుల యాదగిరి, యాకునాయక్, మల్లెపాక రాములు, కొండగడుపుల నాగయ్య, చింతకుంట్ల మనోజ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా ఏదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోడి శ్రీనివాస్ యాదవ్, వడ్డాణం మధుసూదన్, జిలకర్ర చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీ రైతులకు తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల సాయిలుగౌడ్, గాడ్దుల లింగరాజు, జక్కి పరమేష్, గుగులోతు నర్సింగ్‌నాయక్, తూడి లింగారెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల : రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి సుధాకర్ రెడ్డి ధరావతు భద్రు నాయక్, బానోతు లచ్చిరాం నాయక్, పచ్చిపాల అనిల్, నాగరాజు, పిచ్చయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంఘం నాయకుల నిరసన



చివ్వెంల : పొలంలో నిరసన తెలుపుతున్న గ్రామీణ పేదల సంఘం నాయకులు

చివ్వెంల : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మొగ్గయ్యగూడెంలో పొలంలో పేదల సంఘం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో కోణకంచి వీరభద్రయ్య, బాష్పంగు సునీల్, అనంతుల యల్లయ్య, భుక్యా వెంకన్న, ప్రసాద్, అంజయ్య, వెంకన్న, కళావతి, మంగమ్మ, దేవిలి పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



చివ్వెంలలో..



పెన్‌పహాడ్‌లో..